జీవన యానం
కన్నీటి సాగరం

ఇతను నిరుపేద.. పేరు కుందేళ్ల చిన్నయ్య.. ఊరు కలువాయిలోని యానాది సంఘం. పనికి వెళితేనే నాలుగు వేళ్లు నోట్లోకి వెళతాయి. లేకుంటే పస్తులే. అలాంటి స్థితిలో ఉన్న ఇతనికి పెద్దకష్టం వచ్చింది. భార్య కోటేశ్వ రమ్మ కొన్నాళ్ల క్రితం అనారోగ్యానికి గురవగా కాళ్లు, చేతులు చచ్చుబడిపోయాయి. ఏపనీ చేసుకోలేని ఆమెకు అన్నీ తానే అయ్యారు. జీవచ్ఛవంలా మారడంతో రెప్పలా చూసుకుంటున్నారు. ఏపనికీ వెళ్లలేకపోవడంతో జీవనం కష్టంగా మారింది. వీరికి ఇద్దరు పిల్లలు. భార్య, పిల్లల పోషణకు వేరే దారి లేక యాచన ప్రారంభించారు. దీంతో ఆలిని వీపుపై మోస్తున్నారు. ఏడాది వయసున్న చిన్నారిని చీరలో మెడకు కట్టుకున్నారు. పెద్దబిడ్డను ఇంటిదగ్గరే ఒదిలేసి వీరిద్దరినీ మోస్తూ రోజంతా యాచన చేస్తున్నారు. ఎంత దూరం వెళ్లినా తిరిగి రాత్రికి ఇంటికి చేరుకుంటున్నారు. నెల్లూరు నగరంలో 'న్యూస్‌టుడే' కంటపడ్డారు. అతన్ని పలకరించగా తన దీనగాధను వివరించారు. ఏ ఆధారం లేదని.. కనీసం రేషన్ సరకులు కూడా రావడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. ఇతని కష్టాలు చూస్తే కంట కన్నీరొస్తోంది. తెలుసుకుంటే మనసు చివుక్కుమంటుంది.

– నెల్లూరు (కలెక్టరేట్), న్యూస్‌టుడే

తుప్పు పడుతున్నా పట్టించుకోరా..

పొదలకూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 750 మంది విద్యార్థినులు చదువుతున్నారు. వారికి తరగతి గదులు నిర్మించేందుకు గత వైకాపా ప్రభుత్వంలో నాడు-నేడు పథకం కింద రూ.65 లక్షలు మంజూరు చేశారు. ఎస్ఎంసీ ద్వారా చేయాల్సి ఉంది. గుత్తేదారులకు అప్పగించడంతో పునాదుల వరకే నిర్మించి వదిలేయడంతో సామగ్రి తుప్పు పడుతోంది. జడ్పీ సీఈవో విద్యారమ ఇటీవల పాఠశాల తనిఖీ చేసి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. త్వరగా పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, పొదలకూరు

జాతీయ స్థాయి పోటీల గోడ పత్రికల ఆవిష్కరణ

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: వచ్చే నెల 3, 4 తేదీల్లో నెల్లూరులో జరిగే జాతీయస్థాయి బాలురు, బాలికల టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల గోడ పత్రికలను మంగళవారం తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఏసీ సుబ్బారెడ్డి క్రీడా మైదానంలో జరిగే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాల నుంచి బాలబాలికలు ఈ పోటీల్లో పాల్గొంటారన్నారు. నెల్లూరు గ్రామీణ తెదేపా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ జిల్లా అధ్యక్షులు చెవుల యుగంధర్, ఉపాధ్యక్షులు గుడ్లూరు రవిచంద్ర, కైపు లీలాధర్ రెడ్డి, పి.అజయ్ కుమార్, మాజీ మేయరు భానుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడితేనే ఫలితం: బాబూమోహన్

అల్లూరు, న్యూస్‌టుడే: కష్టపడితే ఫలితం ఉంటుందని సినీ నటుడు బాబూమోహన్ అభిప్రాయపడ్డాడు. అల్లూరు రామకృష్ణ కళాశాలలో మంగళవారం 'ఈమె సుబ్బమ్మ.. ఇదియే ఆమె కథ' సినిమా చిత్రీకరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న సినిమా షూటింగ్‌కి దర్శక, నిర్మాతలు కష్టపడుతున్నారన్నారు. తాను నటించిన సినిమాలు విజయాలు సాధించాయన్నారు. గతంలో అల్లూరుకు తాను ప్రజాప్రతినిధిగా వచ్చినట్లు వివరించారు. తనకు ఇప్పటికీ రాజకీయ ప్రముఖులతో సంబంధాలున్నట్లు వివరించారు. పల్లెటూరి వాతావరణంలో చిత్రీకరణ జరుగుతోందన్నారు. మరో సినీనటుడు సప్తగిరి ఈ షూటింగ్‌లో పాల్గొన్నారు.

పట్టణంలోని వెంగళరావునగర్ శివాలయం కోనేటి స్థలాన్ని ఆక్రమించారు. గతంలో రథోత్సవం జరిగిన సందర్భాల్లో తొలుత కోనేటి చుట్టూ ప్రదక్షిణ నిర్వహిస్తుండేవారు. అనంతరం వీధుల్లోకి రథం ఊరేగడం పరిపాటి. ఇక భవిష్యత్‌లో రథోత్సవం నిర్వహించాలన్నా, ఆనవాయితీ ప్రకారం కోనేటి చుట్టూ ఉత్సవ మూర్తులను తిప్పడానికి వీలుపడదు.

పట్టణంలోని వెంగళరావునగర్ శివాలయం కోనేటి స్థలానికి వాయవ్యంగా ఉన్న స్థలాన్ని ఆక్రమిస్తున్నారు. ఈశాన్యంగా వేరొకరు ఇప్పటికే కబ్జా చేయడంతో పోటీగా వెనకనే ఉన్న ఈ జాగాపై మరొకరు కన్నేశారు. ఇప్పటికే గృహ నిర్మాణ సామగ్రిని కూడా కొంతమేర అక్కడకు తరలించుకుని నిల్వ చేసుకున్నారు.

మన్నించు.. మహాదేవా!

కావలి, న్యూస్‌టుడే: ధర్మకర్త మృతి.. ఆ తరువాత కరోనా మహమ్మారితో.. ఆ గుడిలో ఏటా నిర్వహించే ఉత్సవాలు వరుస తప్పాయి. మొక్కుబడిగా ఆలయ నిర్వహణ తప్పా ప్రతి సంవత్సరం చేపట్టే రథోత్సవం ఊసే లేదు. కూటమి పాలన రావడంతో ఇకపై సాంవత్సరీక ఉత్సవాలకు అడ్డంకులు ఎదురయ్యాయి. ఇదే అదనుగా కోనేటి చుట్టూ ఉండే 20 అంకణాల స్థలం వశం చేసుకుంటున్నారు.

అభివృద్ధికి అడుగులు పడుతున్న సమయంలోనే..

అర్ధశతాబ్దం క్రితం వరకు అటవీభూమిగా ఉన్న కావలి వెంగళరావునగర్ ఆ తరువాత డీఫారెస్ట్‌గా మారింది. వివిధ వర్గాలకు నివాసాలతోపాటు పార్కులు, ఆలయాలు, ప్రార్థనామందిరాలకు అప్పట్లోనే కొంత స్థలాలు రిజర్వ్ అయ్యాయి. ఆ క్రమంలో మున్సిపల్ రిజర్వ్‌స్థలంలో 40 ఏళ్ల క్రితం వెంగళరావునగర్‌లో శివాలయం కొలువుదీరింది. ఆలయంతోపాటు కోనేరు అన్నీ ఏర్పడ్డాయి. దాతల ఔదార్యంతో కోనేరు అభివృద్ధి చేద్దామనుకుంటున్న సమయంలోనే ధర్మకర్త మృతిచెందారు. ఇకపై రథోత్సవం చేయాలన్నా, పాత పద్ధతిలో కోనేటి చుట్టూ ప్రదక్షిణకు వీలుగాని పరిస్థితి ఏర్పడింది.

వారేమి పేదలు కాదు

పేదలు కానప్పటికీ దేవుడి స్థలాన్ని ఇలా కబ్జా చేయడంపై స్థానికులుమనస్తాపం చెందుతున్నారు. సాధారణంగా పట్టణ ప్రణాళికా విభాగం అనుమతితోనే ఎవరైనా నిర్మాణాలు చేపట్టాలి. ఇక్కడ వేగంగా నిర్మించిన ఇంటికి ఎలాంటి అనుమతులు లేవు. మున్సిపల్ స్థలమే ఆక్రమిస్తున్నప్పటికీ ఆ అధికారులకు పట్టకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఈ విషయమై కావలి పురపాలక కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్, పట్టణ ప్రణాళిక విభాగాధికారి వివేక్ స్పందిస్తూ ఆక్రమణ విషయం తమ దృష్టికి రాలేదన్నారు. వెంటనే అక్కడ పరిశీలిస్తామన్నారు. ఆక్రమణలను అడ్డుకుంటామన్నారు.

పాతకక్షలతో యువకుడి దారుణహత్య

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: పాత గొడవలు దృష్టిలో పెట్టుకొని రెండు వర్గాల మధ్య వివాదాలు జరుగుతున్నాయి.. ఒక్కసారిగా కత్తులు, కర్రలతో యువకుడిని దారుణంగా హత్య చేయడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. పోలీసుల కథనం మేరకు... బుచ్చి మండలం ఇస్కపాళెం పంచాయతీ పోలినాయుడు చెరువుకు చెందిన **షేక్ పెద్ద రఫీ** (40) పొలం పనులు ముగించుకొని ఇంటికొస్తుండగా అదే ప్రాంతానికి చెందిన పలువురు నాగాయగుంట గ్రామం వద్ద మంగళవారం సాయంత్రం కత్తులు, కర్రలతో దాడికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు వారిని నిలువరించి తీవ్ర గాయాలైన రఫీని బుచ్చి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందారు. దాడి చేసే క్రమంలో అడ్డొచ్చిన ఇద్దరిపై పెట్రోలు పోసి భయభ్రాంతులకు గురిచేశారు. గతంలో జరిగిన గంధ మహోత్సవం, శ్మశాన స్థలం విషయంలో ఇరు వర్గాల మధ్య గొడవలున్నాయని తెలిసిందని, కేసునమోదు విచారిస్తున్నామని ఎస్సై సంతోష్‌కుమార్ రెడ్డి తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఘటన జరిగిన తీరుపై ఆరాతీశారు. దర్యాప్తు వేగవంతం చేశామని, త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

హత్య కేసులో జీవిత ఖైదు

నెల్లూరు(లీగల్), న్యూస్‌టుడే: సహజీవనం చేస్తున్న మహిళను చీరతో ఉరివేసి హత్య చేసిన కేసులో నేరం రుజువు కావడంతో నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ ఎనిమిదో అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి జి.గీత మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. కొడవలూరు మండలం మిక్కిలిపేట గ్రామానికి చెందిన కరేటి పిచ్చయ్య కుమార్తె శ్యామలకు తోటపల్లిగూడూరు మండలం ఇరకానిపల్లికి చెందిన చిరంజీవితో కొన్నేళ్లక్రితం వివాహమైంది. కొంత కాలం తరువాత అభిప్రాయ భేదాలు రావడంతో భర్త, పిల్లలను వదిలేసి శ్యామల పుట్టింటికి వచ్చింది. ఆతరువాత భర్త మృతి చెందాడు. అనంతరం శ్యామల హోటల్‌లో పనిచేస్తూ కీలుగుర్రాలు ప్రదర్శన చేస్తూ జీవనం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో బోగోలు మండలం తెల్లగుంట గ్రామానికి చెందిన యాకోబుకు శ్యామలతో పరిచయం ఏర్పడింది. ఇది అతనితో సహజీవనానికి దారితీసింది. ఈ క్రమంలో ఆమెపై అనుమానం పెంచుకున్న యాకోబు 2021 సెప్టెంబరు 16వ తేదీ ఉదయం గొడవపడి చీరతో ఉరివేసి హత్య చేసి పరారయ్యాడు. మృతురాలి తండ్రి పిచ్చయ్య ఫిర్యాదు మేరకు కావలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితుడిపై కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో శిక్ష, జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పీపీ విజయలక్ష్మి కేసు వాదించారు.

మైనింగ్ విజిలెన్స్ అధికారుల తనిఖీ

సైదాపురం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని పలు మైన్లను మంగళవారం ఒంగోలు మైనింగ్ విజిలెన్స్ బృందం అధికారి సురేష్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పరిశీలించారు. పలు గనుల్లో ఖనిజ నిల్వలు, లీజులు రద్దయిన గనుల్లో అక్రమంగా పనుల నిర్వహణపై పరిశీలించినట్లు సమాచారం.

797 ఇళ్లపై సౌర ఫలకాలు

వింజమూరు, న్యూస్‌టుడే: పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద రాయితీపై జిల్లాలో 797 ఇళ్లపై సౌర ఫలకాలు అమర్చుకున్నారని ఈఈ బాలచంద్ర అన్నారు. టీచర్స్ కాలనీలో సౌర ఫలకాలు అమర్చుకున్న ఇంటిని మంగళవారం పరిశీలించారు.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రాంతీయ కార్యాలయం, హైదరాబాద్ నెం.157/6, మొదటి అంతస్తు, CHAI కాంప్లెక్స్, స్టాఫ్ రోడ్, గన్‌రాక్ ఎన్‌క్లేవ్, సిఖ్ విలేజ్, డైమండ్ పాయింట్, సికింద్రాబాద్–500009.

SOUTH INDIAN Bank

Ref: RO-HYD/REC/GEN/067/2025-26 తేది: 29.04.2025

ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1) యొక్క నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.

రుణగ్రహీత: 1. శ్రీ ఇమ్మడిశెట్టి మల్లికార్జున రావు, డి.నెం.5 48, షాప్ నెం.2, సత్యనారాయణ రైస్ మిల్ కాంపౌండ్, ఉస్మాన్‌సాహెబ్ పేట, SPSR నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ 524002 **మరొక చిరునామా:** ఫ్లాట్ నెం.102, 1వ అంతస్తు, జె.వి.రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524002.

గ్యారంటరు: 2. Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల, ఫ్లాట్ నెం.102, 1వ అంతస్తు, జె.వి.రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524002.

3. శ్రీ ఇమ్మడిశెట్టి విజయ్ కుమార్, ఫ్లాట్ నెం.102, 1వ అంతస్తు, జె.వి.రాజు హోమ్స్, శ్రీరంగరాజపురం, స్టోన్‌హౌస్‌పేట, నెల్లూరు, ఆంధ్రప్రదేశ్ - 524002.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీత/ గ్యారంటరుకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)కి తనఖా పెట్టబడిన మరియు **ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్** (సెక్యూర్డ్ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే స్వాధీనపర్చుకోబడిన దిగువ వివరించబడిన స్థిరాస్తి, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్, నెల్లూరు బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్)కి **మెసర్స్ తృప్తి ట్రేడర్స్** ఖాతాలోని రుణ సౌకర్యాలకు సంబంధించి 28.04.2025 నాటికి బకాయిపడిన **రూ.1,21,18,287.43 (ఒక కోటి ఇరవై ఒక్క లక్షల పద్దెనిమిది వేల రెండు వందల ఎనభై ఏడు రూపాయల నలభై మూడు పైసలు మాత్రమే)** మరియు దానిపై భవిష్యత్ వడ్డీ, వ్యయాలు మరియు ఖర్చులు వగైరాలను దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్ల నుండి రాబట్టుకునేందుకు **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతిపదికన 21.05.2025న విక్రయించబడుతుంది.

ఆస్తి యజమాని పేరు: Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల

స్థిరాస్తి వివరము

ఎస్ఆర్ఓ స్టోన్‌హౌస్‌పేట యొక్క బిల్డర్ అగ్రిమెంట్ నెం.4419/2015 మరియు 10.09.2015 తేదీన రిజిస్టర్ అయిన విక్రయ డాక్యుమెంట్ నెం.4418/2015లో విపులీకరించబడిన, Ms. ఇమ్మడిశెట్టి సుశీల @ ఇమ్మడిశెట్టి వెంకట సుశీల పేరున ఉన్న ఆస్తి మీద అన్ని ఇతర ఉపాంగ హక్కులు & మెరుగుదలలతో నెల్లూరు బిట్ - II గ్రామం, నెల్లూరు సిటీ, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్, స్టోన్‌హౌస్‌పేట సబ్ రిజిస్ట్రేషన్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్, శ్రీరంగరాజపురంలో ఉస్మాన్‌సాహెబ్‌పేట, సర్వే నెం.187/2లోని భూమిపై నిర్మించిన, 880 చ.గజాల మొత్తం విస్తీర్ణంలో 50.16 చ.గజాల అవిభాజ్య వాటా భూమితోపాటు స్టిల్ట్ ఫ్లోర్ నెం.102లో 80 చ.అడుగుల కార్ పార్కింగ్ స్లాట్‌తోసహా కామన్ ఏరియాలు మరియు సదుపాయాలు, ఇతర వసతులలో అన్ని హక్కులు మరియు 1550 చ.అడుగులు లేదా 143.999 చ.మీటర్ల ఆర్‌సిసి నిర్మిత ఫ్లాట్‌తో "జె.వి.రాజు హోమ్స్" రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌లో నిర్మిత గ్రౌండ్ ఫ్లోర్‌లో ఫ్లాట్ నెం.102 యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు ఆనుకొని ఈ ఇంటి స్వంత ప్రహరీగోడ, దక్షిణం: కొంత విస్తీర్ణానికి ఉదయ సుజాతమ్మ ఇంటికి ఆనుకొని ఈ ఇంటి స్వంత ప్రహరీగోడ మరియు కొంత విస్తీర్ణానికి ఉదయ సుజాతమ్మ తర్వాతి ఇంటి గోడ, తూర్పు: కొంత విస్తీర్ణానికి రోడ్, కొంత విస్తీర్ణానికి రాచమళ్ల లక్ష్మీ, రాచమళ్ల శివ ప్రసాద్ ఇళ్ళు, పడమర: కొంత విస్తీర్ణానికి ప్రభుత్వ చిల్డ్రన్స్ హాస్పిటల్‌కు ఆనుకొని ఈ ఇంటి స్వంత ప్రహరీగోడ మరియు ఇతరుల ఇల్లు.

స్వాధీనతా స్వభావం	భౌతిక స్వాధీనత
రిజర్వు ధర	రూ. 48,96,000/– (నలభై ఎనిమిది లక్షల తొంభై ఆరు వేల రూపాయలు మాత్రమే)
ధరావతు (ఇఎండి)	రూ. 4,89,600/– (నాలుగు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే). EMDని 20.05.2025 సా.4.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను.
బిడ్ పెంపుదల సొమ్ము	రూ.50,000/– (యాభై వేల రూపాయలు మాత్రమే)
వేలం తేది మరియు సమయం	21.05.2025 ఉ.11.00 గం. నుండి ఉ.12.00 గం.వరకు (అమ్మకం ముగిసేంతవరకు 5 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపులతో)
బ్యాంక్‌కు తెల్సిన ఎన్కంబ్రెన్సులు	లేవు

అమ్మకం యొక్క వివరమైన నియమనిబంధనల కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వెబ్‌పోర్టల్ వెబ్‌సైట్ అనగా **www.southindianbank.com** నందు ఇవ్వబడిన లింక్‌ను చూడండి. వివరాలు **https://bankauctions.in** లో కూడా లభిస్తాయి. ఆస్తి తనిఖీ, ఇ–వేలం నియమనిబంధనలు లేదా బిడ్ దాఖలుకు సంబంధించి ఏదేని తదుపరి స్పష్టీకరణ కొరకు సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్‌ను **+91 90002 97130/ +91 92906 16886**పై సంప్రదించగలరు.

తేది: 29-04-2025, ప్రదేశం: హైదరాబాద్ చీఫ్ మేనేజర్/అధీకృత అధికారి

यूनियन बैंक Union Bank of India **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

కోవూరు బ్రాంచ్-03331

గజేంద్ర కాంప్లెక్స్, మైదీసెంటర్, మెయిన్ రోడ్, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా-524137.

ఇ- మెయిల్: ubin0803332@unionbankofindia.bank

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యాక్ట్ 54 ఆఫ్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద ప్రకటన (సర్ఫేసి యాక్ట్, 2002) డిమాండ్ నోటీసు

వీరి నుండి: తేది: 24-04-2025

చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, 2002 యొక్క చట్టం 54 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోవూరు బ్రాంచ్

దిగువ వారికి,

ఋణగ్రహీతలు/తనఖాదారులు:	సహ-దరఖాస్తుదారు
1. శ్రీ దేవరపల్లి రవీంద్రబాబు, తండ్రి : నాగభూషణం, డి.నెం.2-6-40, మంగళ స్ట్రీట్, పూలతోట, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా–524137	సహ-దరఖాస్తుదారు : 1. శ్రీమతి దేవరపల్లి శోభారాణి, భర్త : డి.రవీంద్రబాబు, డి.నెం.2-6-40, మంగళ స్ట్రీట్, పూలతోట, కోవూరు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా–524137 సహ-పూచీదారు : 2. శ్రీ తిరుమలశెట్టి వెంకట సురేష్, తండ్రి : టి.కృష్ణమూర్తి, డి.నెం.4-2-43, సంజీవిని అపార్ట్‌మెంట్, రామచంద్రాపురం, నవాబ్‌పేట, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు -524002

అయ్యా / అమ్మా,

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మా **కోవూరు బ్రాంచ్** వారి వద్దనున్న **శ్రీ దేవరపల్లి రవీంద్రబాబు** ఋణ ఖాతా బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున **ది.14-04-2025 తేదీన** మీ ఋణ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. మీ ఋణ ఖాతా **తేది.14-04-2025** నాటికి **రూ.7,39,718.50 పై (అక్షరాలా ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల పద్దెనిమిది రూపాయల యాభై పైసలు మాత్రమే)** ఉన్న బకాయి వివరములు క్రింద ఇవ్వబడినవి.

క్ర.సం.	సౌకర్యం/లోన్	ఋణం మొత్తం (రూ.)	తేది.14.04.2025 నాటికి బకాయి మొత్తము (రూ.)
1	ABPTL/033330100219137	7,00,000.00	2,44,183.00
2	HLPGN/033330100191284	15,00,000.00	4,95,535.50
	మొత్తము	22,00,000.00	7,39,718.50

మీకు మేము అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తమును ఏ మాత్రము చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారము మీ యొక్క బకాయి మొత్తము **రూ.7,39,718.50 పై (అక్షరాలా ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఏడు వందల పద్దెనిమిది రూపాయల యాభై పైసలు మాత్రమే)** ఋణ పత్రములో చెప్పబడిన నియమ నిబంధనలోనున్న ఒప్పందపు వడ్డీరేటు ప్రకారము నెలవారీ వడ్డీతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టప్రకారం లభించు ఏవేని లేదా అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

సెక్యూర్డు ఆస్తి వివరములు

ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కోవూరు మండలం, కోవూరు గ్రామం, మరియు పంచాయితీ, అంగలి వీధి (పూలతోటవారి వీధి), అసెస్‌మెంట్ నెం.502, డి.నెం.2-6-40, వార్డు నెం.02, సర్వే నెం.1116 లోని ఆర్‌సిసి రెసిడెన్షియల్ భూమి మరియు భవనము యావదాస్తి శ్రీ దేవరపల్లి రవీంద్రబాబు గారి పేరున గల ఆస్తి. **హద్దులు : తూర్పు** : షెడ్యూలు ఆస్తిలో తెలిపిన భాగంలోని 33/4 వెడల్పు మార్గము, **పడమర** : గుండల జానకిరామయ్య గారి ఇల్లు మరియు స్థలము కొంతమేర దేవరపల్లి శోభారాణి గారి స్థలము కొంతమేర, **ఉత్తరం** : జరుగుమల్లి మోహన్‌రావు గారి ఇల్లు మరియు స్థలము, **దక్షిణం** : దేవరపల్లి శోభారాణి గారి ఖాళీ స్థలము కొంతమేర రాజా వీధి కొంతమేర.

1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం లభించిన అన్ని హక్కులను ఉపయోగించి హామి ఇవ్వబడిన ఆస్తుల విక్రయముతో బకాయిలు పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయిసొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెబ్ట్ రికవరీ ట్రిబ్యూనల్ ద్వారా మీపై తగు న్యాయ పరమైన చర్యలు తీసుకొనుట మాకు తప్పనిసరి అవుతుంది.

2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) (సవరణ) రూల్స్ 2002లోని రూల్ 3(5)తో చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002లోని సెక్షన్ 13(8) ప్రకారం బహిరంగ వేలం ద్వారా లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్లు కోరడం ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా సెక్యూర్డ్ ఆస్తులు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం నోటీసు ప్రచురణ తేదీకి ముందు ఏ సమయములోనైనా సెక్యూర్డు క్రెడిటర్‌కు అయిన అన్ని వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా సెక్యూర్డ్ క్రెడిటర్ బకాయి మొత్తాలు మీరు చెల్లించేందుకు సర్‌ఫేసి చట్టంలోని నిబంధనలు గమనించవలసిందిగా మిమ్ములను కోరడం అయినది. మీకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడం అయినది. పై తెలిపిన విధంగా బహిరంగ వేలం ద్వారా లేదా ప్రజల నుండి కొటేషన్లు లేదా టెండర్ కోరడం ద్వారా ప్రైవేట్ ఒప్పందం ద్వారా సెక్యూర్డు ఆస్తులు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ కోసం ప్రచురణ తేదీకి ముందు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు అయిన వ్యయాలు, ఛార్జీలతో సహా బకాయి మొత్తం చెల్లించకపోతే, సెక్యూర్డ్ ఆస్తి / ఆస్తులు విడిపించుకొనేందుకు మీకు హక్కులేదని కూడా మీరు గమనించగలరు.

3) సదరు చట్టం యొక్క 13(13) సెక్షన్ ప్రకారము, ఈ నోటీసు పొందిన అనంతరము మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు. సదరు సెక్షన్ యొక్క ఏ విధమైన ఉల్లంఘన జరిపినా తీవ్ర పరిణామాలకు గురిఅవుతారు.

ప్రదేశం : కోవూరు (సం/-చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి)
తేది : 24.04.2025 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కోవూరు బ్రాంచ్-03331

నీలకంఠేశ్వరస్వామి భూమిని పరిశీలించిన సబ్‌కలెక్టర్

ఉలవపాడు, న్యూస్‌టుడే: నీలకంఠేశ్వరస్వామి భూమితో పాటు కరేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఖాళీస్థలాన్ని, ఉలవపాడులోని ఎస్సీ బాలుర వసతిగృహన్ని సబ్‌కలెక్టర్ శ్రీపూజ పరిశీలించారు. ఎందుకోసం స్థలాన్ని పరిశీలించారోగానీ మంగళవారం ఉలవపాడులోని వసతిగృహన్ని పరిశీలించారు. వసతిగృహం భవనం పెచ్చులూడిపోయి శిథిలావస్థకు చేరింది. వర్షాకాలంలో ఉరుస్తోంది. పిల్లలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. వర్షాకాలంలో ఎదురుగా ఉన్న పాఠశాల భవనంలో తలదాచుకుంటున్నారు. కరేడులోని ఎస్సీకాలనీ వద్ద ఉన్న నాలుగు ఎకరాల నీలకంఠేశ్వరస్వామి భూమిని పరిశీలించారు. పరిశీలించేందుకు సబ్‌కలెక్టరుతోపాటు తహసీల్దారు శ్రీనివాసులు, ఆలాయాధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐటీఐల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ కళాశాలల్లో వివిధ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని వెంకటేశ్వరపురం ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ కె.శ్రీధర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆన్‌లైన్ ద్వారా మే 24వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ చేసుకొని రిజిస్టర్ కాపీని భద్రపరుచుకోవాలని తెలిపారు. ఒరిజినల్ ధ్రువపత్రాలను దగ్గరలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో మే 26వ తేదీ లోపు ధ్రువీకరణ చేసుకోవాలని తెలిపారు. వివరాలకు వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.

బాలికల ఐటీఐలో..

వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలికల ఐటీఐ కళాశాలలో ఈ విద్యాసంవత్సరం వివిధ ట్రేడ్స్‌లో శిక్షణ పొందేందుకు మే నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ కె.ఏడుకొండలు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాలిసెట్‌కు సర్వం సిద్ధం

సిబ్బందితో సమీక్షిస్తున్న అధికారులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 10 కేంద్రాల్లో జరగనున్న పాలిసెట్‌కు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. డీకే ప్రభుత్వ మహిళా కళాశాల, వీఆర్ఐపీఎస్, నారాయణ కళాశాలలో చేసిన ఏర్పాట్లను మంగళవారం జిల్లా పరిశీలకులు ఏసుప్రసాద్, జిల్లా కోఆర్డినేటర్ సి.హెచ్. ఏసుదాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశీలకులు ఏసుప్రసాద్ మాట్లాడుతూ బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే ఈ పరీక్షకు అభ్యర్థులు గంటన్నర ముందుగా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. గంట ముందుగా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. నెల్లూరులో అయిదు కేంద్రాల్లో 2,599, ఆత్మకూరులో రెండు కేంద్రాల్లో 527, కావలిలో రెండు కేంద్రాల్లో 596 , కందుకూరులోని ఒక కేంద్రంలో 351 మంది చొప్పున హాజరు కానున్నారని వివరించారు.

వెంకటేశ్వరపురం కళాశాలలో

వెంకటేశ్వరపురంలోని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, వైద్య, ఆరోగ్య, పోలీసు తదితర శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందితో పరీక్షల నిర్వహణ చీఫ్ సూపరింటెండెంట్ విజ్ఞకుమార్ సమీక్షించారు. ఈ కేంద్రంలో 350 మంది పాల్గొంటున్నారని అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రశాంత వాతావరణంలో రాసేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు.

ఆరుగురు పారిశుద్ధ్య సిబ్బందిపై వేటు

నెల్లూరు (జీజీహెచ్), న్యూస్‌టుడే: రోగుల సహాయకులపై అనుచితంగా ప్రవర్తిస్తున్న ఆరుగురు పారిశుద్ధ్య సిబ్బందిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్ధానాయక్ చర్యలు తీసుకున్నారు. శనివారం ఐపీ భవనంలోని రెండో అంతస్తులో ఉన్న పెంచలయ్య అనే రోగి కుటుంబ సభ్యురాలు విజయలక్ష్మి మరుగుదొడ్లు సరిగా లేవని అక్కడ పనిచేస్తున్న రేవతికి తెలిపింది. ఈ క్రమంలో వారి మధ్య వాదనలు చోటు చేసుకున్నాయి. రెండో రోజు ఉదయం ఆసుపత్రి గేటు వద్ద రోగి కుటుంబ సభ్యురాలు విజయలక్ష్మిని పలువురు పారిశుద్ధ్య కార్మికులు చుట్టుముట్టారు. ఈ నేపథ్యంలో బాధితురాలు సూపరింటెండెంట్‌కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో పాటు ఇటీవల ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో పారిశుద్ధ్య సిబ్బంది రేవతి, ధనమ్మ, బీబీజాన్, శైలజ, అమల, యాలమ్మను వారం రోజుల పాటు విధుల నుంచి సస్పెండ్ చేశారు.

యోగాలో జాతీయస్థాయిలో ప్రతిభ

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, యోగాసన భారత్ సంయుక్తంగా నిర్వహించిన రెండో ఏషియన్ ఇంటర్నేషనల్ యోగా స్పోర్ట్స్ ఛాంపియన్ పోటీల్లో నెల్లూరుకు చెందిన గుంజి కావ్యశ్రీ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకం సాధించారు. ఈ నెల 25వ తేదీ నుంచి 27 వరకు దిల్లీలో ఈ పోటీలు జరిగాయి. 21 దేశాల నుంచి యోగా సాధకులు పాల్గొన్నారు. కావ్యశ్రీని పలువురు అభినందించారు.

బంగారు పతకం అందుకుంటున్న కావ్యశ్రీ

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 9,264
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 74,112
వెండి గ్రాము :	రూ. 103.30

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	92
రిటైల్	114
లేయర్	100
బ్రాయిలర్స్	165
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	188
లేయర్ మాంసం	170
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	105
లేయర్	100
బ్రాయిలర్స్	192
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	212
లేయర్ మాంసం	170

ఇసుక అక్రమార్కులతో సర్కారుకు చెడ్డపేరు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఇసుక అక్రమార్కులతో ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి మండిపడ్డారు. నగరంలోని దీనదయాళ్‌నగర్ సమీపంలో పెన్నా నదిలో సోమవారం అర్ధరాత్రి దాటాక అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను నుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అడ్డుకున్నారు. ఎవరు తరలించమన్నారో చెప్పాలని కాపలాదారులు, టిప్పర్ల పొక్లెయిన్ల డ్రైవర్లను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిప్పర్లతో ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారని.. స్థానికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. పేదల కోసం సీఎం చంద్రబాబు ఉచితం చేస్తే దీన్ని అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ రవాణా చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి పొంగూరు నారాయణ పోలీసులను ఆదేశించినా రాత్రిళ్లు రవాణా చేస్తున్నారన్నారు. వీరిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సంతపేటకు చెందిన కన్నా అలియాస్ కార్తిక్ అక్రమంగా రవాణా చేయిస్తున్నారని, అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. శ్రీనివాసులురెడ్డి వెళ్లి అడ్డుకోవడం చర్చనీయాంశంగా మారింది. కొద్ది కాలం క్రితం ఈఅంశం మంత్రి దృష్టికి వెళ్లినట్లు సమాచారం.

దీనదయాళ్‌నగర్ సమీపంలో ఇసుక లారీలను అడ్డుకుంటున్న కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి

ఇది కావలి పట్టణంలోని వెంగళరావునగర్ 100 అడుగుల రహదారి నుంచి బీరువాల కూడలికి వెళ్లే మార్గంలో ఓ ఇంటి ముందు ఏర్పడిన మురుగునీటి గుంత. ఆ మార్గంలో రహదారి నిర్మించి చాలా సంవత్సరాలైంది. మురుగు కాలువ నిర్మించడం మాత్రం మరిచారు. ఏటవాలుగా ఉండే ఆ రహదారిపై ఎగువన ఉన్న నివాసాల నుంచి మురుగు దిగువనకు రావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.



రహదారులతో సరి.. కాలువలేవీ?

న్యూస్‌టుడే, కావలి

ఎక్కడైనా రహదారులు నిర్మిస్తే వాటికి అనుసంధానంగా మురుగుకాలువలు ఏర్పాటుచేస్తారు. ఇందుకు నిధులు కేటాయిస్తారు. కానీ కావలిలో అందుకు విరుద్ధంగా చేస్తున్నారు. రహదారులను వేసి చేతులు దులుపుకొంటున్నారు. దీంతో మురుగునీటి ప్రవాహానికి సమస్యలు ఏర్పడుతున్నాయి. ఫలితంగా దుర్గంధంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు ఏర్పాటుచేయాలని వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదు. ఇదే క్రమంలో రోడ్ల నిర్మాణంలో నిబంధనలు పాటించడం లేదు. దీంతో వీటి జీవిత కాలం తరిగిపోతుంది.

కావలి విస్తీర్ణం	61.09 కి.మీ
మొత్తం రహదారులు	278 కి.మీ
కచ్చా, గ్రావెల్ రహదారులు	74 కి.మీ
తారురోడ్లు	12 కి.మీ
సీసీ రోడ్లు	192 కి.మీ
మురుగుకాలువలు	160 కి.మీ (సుమారు)

వాస్తవమే

సాయిరాం, డీఈఈ, కావలి పురపాలక సంఘం

వెంగళరావునగర్‌తోపాటు వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లున్నా, మురుగుకాలువలు లేకపోవడం వాస్తవమే. గతంలో అలా జరిగింది. ఇకపై కాలువలకు కూడా ప్రాధాన్యం ఇస్తాం. ప్రజలకు సమస్యలు లేకుండా చూస్తాం.

గ్రామాల్లోనూ అంతే!

ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో కూడా అంతర్గత రహదారులు విస్తృతంగా నిర్మిస్తున్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో ఈ నిర్మాణాలు చేస్తున్నారు. అయితే ఎక్కడా కాలువ పనులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఒక్క కావలి మండల పరిధిలోనే సుమారు రూ.3కోట్ల విలువైన సిమెంట్ రహదారులు నిర్మించారంటే నాయకులు వీటికి ఎంత ప్రాధాన్యం ఇస్తున్నారో తెలుసుకోవచ్చు.

EENADU e Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

46 లక్షలకే 3BHK Flat, 100% వాస్తు, 1550 SFt., ఫస్ట్ 3 కస్టమర్స్‌కు మాత్రమే. అల్లిపురం రోడ్, వేమారెడ్డి నగర్, నెల్లూరు. ఫోన్: 9246433376, 8919876086.

PLOT FOR SALE

వనంతోపు సెంటర్‌కు దగ్గరలోని స్నేహనగర్‌లో 27 అంకణాలు తూర్పు వాకిలి ప్లాట్ మరియు 23 అంకణాల పడమర వాకిలి ప్లాట్ అమ్మకానికి కలవు. Contact: 96422 18382

కోవూరు శాంతినగర్ దగ్గర NUDA అప్రూవల్ కలిగిన లే-అవుట్ నందు 20 అం॥ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. సంప్రదించండి ✆ 99088 79397

SHOP FOR SALE

షాపు రూము అమ్మకం

నెల్లూరు మద్రాసు బస్టాండు మెయిన్ రోడ్ A2B, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రక్కన మంచి వ్యాపార కూడలిలోని రావుల షాపింగ్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో 250 S.ft. గల షాపు రూమ్ అమ్మబడును.

Con: 99851 57449

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... వివరాలకు..

B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

JOBS

నెల్లూరు సిటీలో టీ మాస్టర్, ఫుడ్ కోర్టుకు స్నాక్స్, పిజ్జా, బర్గర్, మోమోస్, ఫ్రైడ్ చికెన్, సమోస, జ్యూస్, లస్సీ చేయుటకు అనుభవం ఉన్న కిచెన్ స్టాఫ్ కావలెను. ✆ 90304 29457

టీమ్‌లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్, బ్యాంక్ అనుబంధ సంస్థలో కావలెను. Sal+ Inc - 40వేలు, వ: 30+, Q: 10th + రిటైర్డ్, వ్యాపారస్తులు, RMP డాక్టర్స్, గృహిణులు, ఇన్సూరెన్స్ ఏజెంట్స్, మార్కెటింగ్. ✆ 90524 70111.

బెంగళూరులో ఒక్కరికి వంట చేయటానికి ఆడమనిషి కావలెను. ఫోన్: 8310819507

ఎలక్ట్రానిక్స్ & హోమ్ అప్లయన్సెస్ రంగంలో (ఫ్రిజ్, వాషింగ్ మెషిన్, A/C, TVలను సర్వీస్ చేయగల) మార్కెటింగ్ ఫీల్డ్ నందు కనీసం 3 సం॥ అనుభవం గల సర్వీస్ మేనేజర్స్, రీజినల్ మేనేజర్స్ కావలెను. సంప్ర: GARUDA MART INDIA PVT. LTD. ✆ 93534 00255

భూమి ఇన్ఫ్రా రియాలిటీ ఆఫీస్ నందు పనిచేయుటకు మంచి వాక్చాతుర్యం కలిగిన లేడీ టెలికాలర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. చిల్డ్రన్స్ పార్క్ రోడ్. ✆ 93469 48665, 93817 79202

FACULTY/ TEACHERS

Kindergarten Teachers Wanted: Must be child friendly. English Proficiency required. Itty Bitty School, Balaji Nagar, Nellore. ✆ 76600 00903 / 76600 00901

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.